రైతు బలం... దేశం బలం

ఆదిత్య

వ్యవసాయ ప్రత్యేక

(టీ మీడియా అనుబంధం)

తెలుగు రాష్ట్రాల రైతన్నల కోసం... రైతన్నల గోంతుక

A4 NEWS EDITION | మంగళవారం, 03-11-2026 | తెలుగు డిజిటల్ వ్యవసాయ వార్తలు

సీతాఫలంపై ఎల్‌నినో ఎఫెక్ట్

దిగుబడి 60–70 శాతం తగ్గే అవకాశం

- ఎండల ప్రభావంతో పూత రాలిపోవడం
- హైదరాబాద్‌కు రోజువారీ రాక తగ్గుదల
- గత సీజన్‌లో 150–200 మెట్రిక్ టన్నులు
- ఈసారి సుమారు 12,000 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా
- కిలో ధర రూ.200–300



> “రూ.50కి మూడు చిన్న పండ్లు ఇస్తున్నారు
> — మీనా, కొనుగోలుదారు

హైదరాబాద్, నవంబర్ 03 (టీ మీడియా): ఈ సీజన్‌లో సీతాఫలంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా పడిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అధిక ఎండలు, వేడి గాలుల కారణంగా చెట్లపై పూత నిలవకపోయి పెద్ద ఎత్తున రాలిపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మార్కెట్‌కు రోజువారీగా సీతాఫలాల రాక కూడా గణనీయంగా తగ్గింది.

గత సీజన్‌లో సుమారు 150–200 మెట్రిక్ టన్నుల సీతాఫలం దిగుబడి నమోదైంది. అయితే ఈసారి మొత్తం రాష్ట్రంలో సుమారు 12,000 మెట్రిక్ టన్నుల మేరకే దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఉద్యాన శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మార్కెట్‌లో ప్రస్తుతం కిలో ధర రూ.200 నుంచి రూ.300 వరకు పలుకుతోంది.

రైతన్నకు అండగా హార్టికల్చర్ విద్యార్థులు



ములుగు, నవంబర్ 03 (టీ మీడియా): ములుగులోని హార్టికల్చర్ విశ్వవిద్యాలయాన్ని ఐసీఆర్ (ICAR) విద్యార్థుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాలయ పరిసరంలో జరుగుతెన్న వివిధ ఉద్యానపర అధ్యయన కార్యక్రమాలను పరిశీలించారు.

ప్రత్యేకంగా వేదురు (బాంబూ) సాగు, ఎర్రచందనం, మహాగని, టేకు మొక్కల పెంపక విధానాలు, అలాగే మామిడి గ్రాఫ్టింగ్ (కలంపద్ధతి) పై నిపుణుల నుంచి ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ సర్యటన రైతులకు ఉపయోగపడే అధునిక ఉద్యాన సాంకేతికతలను తెలుసుకునేందుకు తమకు ఎంతో ఉపయుక్తమైందని విద్యార్థులు తెలిపారు.

జలమయమైన ధాన్యం కుప్పలు



మెదక్/సిద్దిపేట, నవంబర్ 03 (టీ మీడియా): మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి, మొక్కజొన్న ధాన్యం పెద్ద ఎత్తున తడిసిపోయింది.

వర్షం అకస్మాత్తుగా రావడంతో ధాన్యాన్ని సకాలంలో కప్పేందుకు రైతులు పడిన శ్రమ వృధా అయ్యింది. తడిసిన ధాన్యం నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని స్వీకరించి వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని, రైతులకు మరింత నష్టం జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.